

2లో

బాలికల వసతి గృహ శంకుస్థాపన లో పాల్గొన్న మంత్రి, ఎంపీ,ఎమ్మెల్యే

RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
జనవరి : 26 ఆదివారం సంపుటి : 29 సంచిక : 23

# ఓటు శక్తివంతమైన మన ప్రజాస్వామ్యానికి గుర్తు

- ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి
- అట్టహాసంగా జాతీయ ఓటరు దినోత్సవం





అగ్ని న్యూస్,మార్కాపురం (జనవరి 25)

జాతీయ ఓటర్ల దినోత్సవం అనేది శక్తివంతమైన మన ప్రజాస్వామ్యానికి గుర్తు అని ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి తెలిపారు. జాతీయ ఓటర్ల దినోత్సవంలో భాగంగా శనివారం పట్టణంలో సబ్ కలెక్టర్ కార్యాలయం నుండి నాయుడుబజార్ వరకు నిర్వహించినర్యాలీ కార్యక్రమంలో ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయుడు బజార్ లో మహిళలకు ముగ్గుల పోటీలు ఏర్పాటు చేశారు. పెద్ద ఎత్తున పాల్గొన్న మహిళలు ఓటు హక్కు నమూనాలతో ముగ్గులు వేయగా వాటిల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా 2లో

# బీజేపీ పట్టణ అధ్యక్షులు గా బాధ్యతలు స్వీకరించిన పాదర్తి




- ప్రమాణస్వీకారం లో పాల్గొన్న జిల్లా బీజేపీ అధ్యక్షులు సెగ్గం



అగ్ని న్యూస్,మార్కాపురం (జనవరి 25): పట్టణ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులుగా ఎంపికైన పాదర్తి ఆంజనేయులు శనివారం బాధ్యతలు స్వీకరించారు. పట్టణంలోనిప్రెస్ క్లబ్ నందు నిర్వహించిన కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులుగా పాదర్తి ఆంజనేయులు ప్రమాణ స్వీకారం చేశారు.జిల్లా బీజేపీ నూతన అధ్యక్షులు సెగ్గంశ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరై, బిజెపి పట్టణ అధ్యక్షులుగా ఆంజనేయులు చేత ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం శ్రీనివాసరావు మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోడీ సారథ్యంలో పార్టీ కోసం కృషి చేసే 2లో

# కాటంరాజు గంగాభవాని దేవస్థానం అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తా

- వై.పాలెం తెదేపా ఇన్చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు



అగ్ని న్యూస్, మార్కాపురం (జనవరి 25): యాదవుల ఆరాధ్య దైవమైన వేణుతల కాటంరాజు గంగాభవాని దేవస్థానం అభివృద్ధికి తన వంతుగా సహాయ సహకారాలు అందిస్తానని యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి, మాజీ రాష్ట్ర లిడ్ క్యాప్ చైర్మన్ గూడూరి ఎరిక్షన్ బాబు తెలియజేశారు.

2లో



# బెస్ట్ ఎలక్టోరల్ ప్రాక్టీసెస్ అవార్డు-2024 పొందిన కలెక్టర్ తమీమ్ అన్సారియా

అగ్ని న్యూస్, ఒంగోలు (జనవరి 25): జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియాకు బెస్ట్ ఎలక్టోరల్ ప్రాక్టీసెస్ అవార్డు-2024 లభించింది. శనివారం విజయవాడలోని తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో జరిగిన 15వ జాతీయ ఓటర్ల దినోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధానకార్యదర్శి కె.విజయానంద్ చేతుల మీదుగా ఆమె అవార్డు అందుకున్నారు.

అత్యంత పారదర్శకంగా ఓటర్ల జాబితా రూపకల్పన, అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకునేందుకు నిర్వహించే వినూత్న కార్యక్రమాలు, ఓటర్లను జాగృతం చేయడం తదితర అంశాల్లో అత్యుత్తమ పనితీరు కనబరిచినందుకు కలెక్టర్ ఈ అవార్డును అందుకున్నారు. అదేవిధంగా ఉత్తమ పనితీరు కనపరిచినందుకు ఒంగోలు ఆర్డిఓ కే.లక్ష్మీ ప్రసన్న ,దర్శి తహసిల్దారు ఎం.శ్రావణ్ కుమార్ లకు కూడా అవార్డులు లభించాయి. అవార్డు గ్రహీతలను సీఎస్ విజయానంద్‌తో పాటు మాజీ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ డా. నిమ్మగడ్డ రమేష్ కుమార్, జాయింట్ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ ఏ.వెంకటేశ్వరరావు, ఇతర అధికారులు అభినందించారు. అవార్డు అందుకున్న కలెక్టర్, ఆర్డిఓ,తహసిల్దార్ లను జిల్లాలోని అధికారులు అభినందించారు.

RK అగ్ని న్యూస్ The Power Of Truth



## బాలికల వసతి గృహ శంకుస్థాపన లో పాల్గొన్న మంత్రి, ఎంపీ,ఎమ్మెల్యే

మొదటి పేజీ తరువాయి


అగ్ని న్యూస్,ఒంగోలు (జనవరి 25): నగరంలోని 14వ డివిజన్ టీటీడీ ఫంక్షన్ హాల్ నందు 6.15కోట్లతో మంజూరైన బాలికల వసతి గృహం శంకుస్థాపన కార్యక్రమంలో సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి, ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి,ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్, నగర మేయర్ గంగాడ సుజాత, నాయకులు కోలా ప్రభాకర్,బెల్లం సత్యనారాయణ, కుప్పా రంగ సాయి,పాలపర్తి శ్రీనారెడ్డి నాయకులు పాల్గొన్నారు.

## తర్లుపాడులో జాతీయ ఓటర్ల దినోత్సవ వేడుకలు




అగ్నిన్యూస్,తర్లుపాడు(జనవరి25):మండల కేంద్రమైన తర్లుపాడు లో శనివారం జాతీయ ఓటర్ల దినోత్సవ వేడుకలు తహసీల్దార్ యూ విజయ భాస్కర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామం లో ర్యాలీ నిర్వహించి భారత పౌరులమైన మేము, ప్రజాస్వామ్యంపై స్థిరమైన విశ్వాసం కలిగి, మన దేశ ప్రజాస్వామ్య సంప్రదాయాలను స్వేచ్ఛా, న్యాయమైన శాంతియుత ఎన్నికల గౌరవాన్ని నిలబెట్టు కుంటామని ప్రతి ఎన్నికలలో నిర్భయంగా మతం, జాతి, కులం, కమ్యూనిటీ, భాష లేదా ఏదైనా ప్రేపణల ప్రభావానికి లోనుకాకుండా ఓటు వేయండి అని తహసీల్దార్ ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు సుధాకర్, వెల్ఫేర్ సుధీర్, మహిళ పోలీస్మాధవి, ఇంజనీరింగ్ అసిస్టెంట్ భవాని, వి ఆర్ ఏ చల్లగాలి చెన్నయ్య, షేక్ రసూల్, నెహ్రూ యూత్ అధ్యక్షులు పుల్లయ్య పాల్గొన్నారు.

## ధాత్రుత్వాన్ని చాటుకున్న కేతగుడిపి సర్పంచ్ పెద్ద మస్తాన్



అగ్ని న్యూస్,తర్లుపాడు (జనవరి 25): కేతగుడిపి గ్రామంలో పాలెంలోని బేతం కోటయ్య అనారోగ్యం తో శుక్రవారం రోజున మరణించాడు. దీంతో మట్టిఖర్చుల నిమిత్తం సర్పంచ్ డి.పి మస్తాన్ బ్రదర్స్ 5000 రూపాయలు, డి పి యం యూత్ మెంబెర్స్ 8500 రూపాయలు గ్రామ పెద్దల సమక్షంలో డి పి యం యూత్ అందరు కలసి సర్పంచి చేతుల మీదుగా వారికి అందజేశారు.

## ఓటు శక్తివంతమైన మన ప్రజాస్వామ్యానికి గుర్తు

మొదటి పేజీ తరువాయి

శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి హాజరై మాట్లాడుతూ ప్రతి పౌరునికి రాజ్యాంగం తమ ఓటు హక్కును స్వచ్ఛందంగా వినియోగించుకొనే అవకాశాన్ని కల్పిస్తుందని మన భవిష్యత్తుకు ఇది ఎంతో దోహదపడుతుందని తెలిపారు. సబ్ కలెక్టర్ వెంకట త్రివినాగ్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరుడు తమ ఓటు హక్కును స్వచ్ఛందంగా ఉపయోగించుకోవాలని భారతదేశాన్ని ప్రజాస్వామ్య బలంచేకూర్చాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నారాయణ, తహసిల్దార్ చిరంజీవి, డిప్యూటీ తహసిల్దార్ శ్రీనివాసులు, సబ్ కలెక్టర్ సిసి సుబ్బారావు , సి ఐ పి సుబ్బారావు, పట్టణ ఎస్ఐ లు సైదు బాబు, రాజమోహన్ రావు, అంగన్వాడి సిడిపివోలు, టీచర్స్, వీఆర్వోలు సచివాలయ సిబ్బందితో పాటు టిడిపి మండల పార్టీ అధ్యక్షులు జవ్వాజి రామానుజుల రెడ్డి, పట్టణ అధ్యక్షులు మౌలాలి, మాలపాటి వెంకటరెడ్డి (మోద్దు),33 వ వార్డు కౌన్సిలర్ నాలి కొండయ్య యాదవ్,కాకర్ల శ్రీను, గఫారు, దూదేకుల నాసరయ్య, డిడి రవి లు పాల్గొన్నారు.

## బీజేపీ పట్టణ అధ్యక్షులు గా బాధ్యతలు స్వీకరించిన పాదర్తి

మొదటి పేజీ తరువాయి

ప్రతి కార్యకర్తకు భారతీయ జనతా పార్టీలో గుర్తింపు ఉంటుందని అన్నారు. పార్టీలో ధనిక, పేద అనే తేడా ఉండదని ప్రతి ఒక్కరికి సముచిత స్థానం కల్పించడం జరుగు తుందన్నారు. ప్రకాశం జిల్లా నూతన అధ్యక్షుడిగా నన్ను ఎన్నిక చేయడం జరిగిందన్నారు. బీజెపి అధిష్టానం నమ్మకాన్ని వమ్ము చేయకుండా జిల్లా మరియు నియోజకవర్గాలలో పార్టీని బలోపేతం చేయడానికి కృషి చేస్తానని తెలిపారు. నూతన పట్టణ అధ్యక్షుడుపాదర్తి ఆంజనేయులు మాట్లాడుతూ పట్టణంలోని 35 వార్డుల్లో కమిటీ ఏర్పాటు చేసి, పట్టణం లో పార్టీ అభివృద్ధికి, పార్టీ నాయకుల సహకారం తో కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ పీవీ కృష్ణారావు, జాతీయ కౌన్సిల్ సభ్యులు శాసనాల సరోజిని, జిల్లా అధికార ప్రతినిధి విజయలక్ష్మి, సీనియర్ నాయకులు బొంతల కృష్ణ, చిన్నయ్య, అసెంబ్లీ కో కన్వీనర్ దేవిశెట్టి చంద్రశేఖర్, మద్దెల లక్ష్మి, కోటపాటి రాజ శ్రీకాంత్, రామకృష్ణ, ఎర్రగొండపాలెం, పొదిలి, మార్కాపురం మండల నాయకులు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాటంరాజు గంగాభవాని దేవస్థానం అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తా

మొదటి పేజీ తరువాయి

శనివారం మార్కాపురం బీసీ భవన్ లో యర్రగొండపాలెం నియోజకవర్గ యాదవ సోదరుల ఆత్మీయ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ సుమారు 700 పైన సంవత్సరాల చరిత్ర కలిగినటువంటి కాటంరాజు ఆలయ అభివృద్ధిలో తాను సంపూర్ణంగా సేవలు అందిస్తానని, కనిగిరి ప్రాంతానికి చెందినటువంటి తాను తన చిన్నతనం నుండి తమ పరిధిలో ఉన్నటువంటి కాటమరాజు ఆలయానికి గ్రామస్తులు అందరితో కలిసి వెళ్లేవాడినని తాను గతంలో ఎంపిపి గా పనిచేసిన కాలంలో అక్కడ ఉన్నటువంటి కాటంరాజు కొండపైకి జెసిబి ద్వారారోడ్డు మార్గాన్ని ఏర్పాటు చేశారని గుర్తు చేసుకున్నారు.యర్రగొండపాలెం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జిగా నియమితులైన తర్వాత తాను అనేకమార్లు పెద్దారవీడు మండలంలోని కాటంరాజు స్వామి గంగమ్మ తల్లి దర్శనం చేసుకున్నానని తన చిన్ననాటి నుండి తాను కాటమరాజు భక్తుడనని ఆయన తెలియజేశారు.తనకు పి ఎల్ పి యాదవ్ కు ఉన్న చిరకాల స్నేహం వల్ల ఈరోజు బీసీ భవన్ లో మిమ్మల్ని కలుసుకున్నానని, తన నియోజకవర్గ పరిధిలో ఉన్నటువంటి ఆలయ అభివృద్ధికి కమిటీ వారు కోరిన విధంగా అంచలవారీగా ఓవర్ హెడ్ ట్యాంకు విత్ పవర్ బోరు, విద్యుత్ స్తంభాల ద్వారా విద్యుత్తు లైట్లు, ట్రాన్స్ఫార్మర్ స్థాయిని పెంచేయడం, గతంలో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అధికారం ఉన్నప్పుడు ప్రకటించిన విధంగా బీసీ కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేయడం వంటి పనులన్నిటిని రాష్ట్ర ప్రభుత్వ అధినేత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు.తాను మొదటి నుండి ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ వర్గాల తో పాటు అన్ని వర్గాల యొక్క అభిమానిగా ఉన్నానని వారి అభిమానంతోటే ఈ స్థాయికి చేరుకోగలిగానని ఆయన గుర్తు చేసుకున్నారు. యర్రగొండపాలెం నియోజకవర్గంలోని అనేక మండలాల నుంచి వచ్చినటువంటి యాదవ సోదరులందరూ పి ఎల్ పి యాదవ్ ఆధ్వర్యంలో గజమాలతోనూ దుశ్శా లువలతోనూ ఎరిక్షన్ బాబును ఘనంగా సత్కరించారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి పి ఎల్ పి యాదవ్ యాదవ్ సామాజిక వర్గం మీద ప్రేమతో కాటంరాజు స్వామి మీద భక్తితో ఎరిక్షన్ బాబు ఎంతో ఉదారమైనటువంటి మనసుతో ఆలయ అభివృద్ధికి పాటు పడతానని హామీ ఇవ్వడాన్ని ఈ సందర్భంగా అభినందించారు.ఈ సమావేశం నుండే సంబంధిత అధికారులకు ఎర్రగొండపాలెం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి ఫోన్ ద్వారా సంప్రదించి ఆలయ అభివృద్ధికి ఏర్పాట్ల గురించి చర్చించడం అయినది.ఈ కార్యక్రమంలో కాటమరాజు ఆలయ బాధ్యులైనటువంటి గుమ్మా గంగరాజు, మూడమంచు కొండ గురువయ్య యాదవ్, పాముల పోల్ రాజు యాదవ్, యానా వెంకటేశ్వర్లు యాదవ్, గోసు సుబ్బారావు యాదవ్, గుమ్మ బాలనాగయ్య యాదవ్ గంగుల ఎల్లయ్య యాదవ్ పిన్నిక చక్రపాణి యాదవ్ మెట్ల చెంచయ్య యాదవ్ గుమ్మ ఎల్లయ్య యాదవ్, బుర్రి చిన్న వెంకటేశ్వర్లు యాదవ్ పాలెం చెంచయ్య నాయి లతోపాటు సుబ్బరామిరెడ్డి మరియు అనేక గ్రామాల పెద్దలు ఈ సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## బిజెపి ఆధ్వర్యంలో పిల్లలకు, వృద్ధులకు దుప్పట్లు, పండ్లు, స్వీట్స్ పంపిణి



అగ్ని న్యూస్,మార్కాపురం (జనవరి 25): పట్టణంలో స్ఫూర్తి వెల్ఫేర్ సొసైటీ మానసిక రుగ్మత ఆశ్రమం నందు నూతన బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షుడు సెగ్గం శ్రీనివాసరావు విచ్చేసిన సందర్భంగా భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా స్టేట్ లీడర్ రాజా శ్రీకాంత్ కోటపాటి పిల్లలకు, వృద్ధులకు దుప్పట్లు, పండ్లు, స్వీట్స్ పంచడం జరిగింది. తదనంతరం జిల్లా అధ్యక్షులు వారి బాగోగులు అడిగి తెలుసుకున్నారు. వారికి కావలసినవి సమకురుస్తామని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమాలలో నియోజకవర్గ కన్వీనర్ పి వి కృష్ణారావు, శాసనాల సరోజిని, యర్రగొండపాలెం కన్వీనర్ నాగేశ్వర్ రావు, బొంతల కృష్ణ, చిన్నయ్య, పట్టణ అధ్యక్షులు ఆంజనేయులు, ఏ.సుబ్బారావు, రామకృష్ణ, కామేశ్వరరావు, భోగ్యం వెంకటేశ్వర్లు, గొల్ల సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## 4 వ వార్డు లో పర్యటించిన ఎమ్మెల్యే కందుల



అగ్ని న్యూస్,మార్కాపురం (జనవరి 25): ప్రజా సమస్యలు తెలుసుకోవడానికే మన ఊరు మన ఎమ్మెల్యే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి తెలిపారు. పట్టణంలోని 4 వ వార్డులో శనివారం మన ఊరు మన ఎమ్మెల్యే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందుల, నాయకులతో కలిసి వార్డులో కలియ తిరుగుతూ ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా నాలుగో వార్డ్ లో డ్రైనేజ్ సమస్య తీవ్రంగా ఉందని పంట కాలవలో మురుగు పేరుకుపోయి మురుగునీరు ప్రవహించడం లేదని అందువలన తీవ్ర దుర్గంధం వెదజల్లుతూ దోమల సమస్యతో డెంగ్యూ ,చికెన్ గున్యా లాంటి జబ్బులు ప్రజలకు వస్తున్నాయని అన్నారు. ఈ సమస్యను రెండు మూడు రోజుల్లో పరిష్కరిస్తామని అధికారులు తక్షణమే స్పందించి రెండు మూడు రోజుల్లో ఈ సమస్య పరిష్కరించాలని అప్పటికప్పుడే అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ప్రజలు కొత్త పెన్షన్లు ,కొత్త రేషన్ కార్డులు కావాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నారాయణ రావు, తెలుగుదేశం నాయకులు మౌలాలి,దగ్గుల శ్రీనివాస్ రెడ్డి, ఖాన్, కాశీ రావు, బాలుడు, తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా బీజేపీ నూతన అధ్యక్షులకు ఘన స్వాగతం పలికిన యర్రగొండపాలెం బిజెపి నాయకులు

అగ్ని న్యూస్,యర్రగొండపాలెం (జనవరి 25): భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన సెగ్గం శ్రీనివాసులు శుక్రవారం సాయంత్రం మొదటిసారిగా ఎర్రగొండపాలెం పట్టణానికి వచ్చారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రధాన రహదారి గుండా బిజెపి నాయకులు అందరూ ర్యాలీగా వెళ్లి పట్టణంలోని మహనీయుల విగ్రహాలైన డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ,మహాత్మా గాంధీ, మహాత్మా జ్యోతిరావు పూలే ,స్వామి వివేకానంద, శ్రీ శ్రీ, భగీరథ మహర్షి విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం పట్టణంలోని భారతీయ జనతా పార్టీ ఆఫీసులో జరిగిన నియోజకవర్గ కార్యకర్తల సమావేశంలో నూతన జిల్లా అధ్యక్షులు సెగ్గం శ్రీనివాసులు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ నాపై నమ్మకం ఉంచి నాకు జిల్లా అధ్యక్షులుగా అవకాశం కల్పించినందుకు ముందుగా ప్రధాని నరేంద్ర మోడీకి అలాగే అమిత్ షా కి,జేపీ నడ్డా కు, ఆంధ్రప్రదేశ్ బిజెపి అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి కి రుణపడి ఉంటానని అన్నారు. యర్రగొండపాలెం నియోజకవర్గం పై నేను ప్రత్యేక దృష్టి సాధించి ఈ నియోజకవర్గంలో బిజెపిని బలోపేతం చేస్తానని అందుకు మీ అందరి సహకారం కావాలన్నారు. ఎర్రగొండపాలెం నియోజకవర్గంలో బిజెపి కార్యకర్తలు పడుతున్న బాధలను చూస్తున్నానని, వాటిని పెద్దల దృష్టికి తీసుకువెళ్తానని అన్నారు. జిల్లాలో ఉన్నటువంటి బిజెపి కార్యకర్తలకు ఎప్పుడు నేను అందుబాటులో ఉంటానని వారు తెలియజేశారు. త్వరలో తాను జిల్లా అధ్యక్షులుగా ప్రమాణ స్వీకారం చేయబోతున్నానని అందుకు మీరందరూ కూడా రావాలని మీ అందరిని ఆహ్వానిస్తున్నట్లు తెలియజేశారు. అనంతరం నూతన జిల్లా అధ్యక్షులను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా నాయకులు, నియోజకవర్గ నాయకులు మండలాల నాయకులు కార్యకర్తలు వివిధ బీసీ సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఆరోగ్యానికి క్రీడలు ఎంతో దోహదం

### - గౌతవరం క్రికెట్ పోటీలలో పాల్గొన్న బీజేపీ నాయకులు



అగ్ని న్యూస్,గిద్దలూరు (జనవరి 25): పోలేరమ్మ తిరునాళ్ళ సందర్భంగా రాచర్ల మండలం గౌతవరంలో ప్రారంభించిన క్రికెట్ పోటీలలో రాచర్ల మండలం ఏస్ ఐ కె కోటేశ్వర రావు తో కలసి క్రికెట్ పోటీలను బీజేపీ నాయకులు ప్రారంభించారు. శనివారం అనంపల్లి, అచ్చంపేట జట్ల మధ్యన క్రికెట్ మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్ కు ముఖ్య అతిథిగా భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు భవ నాసి వెంకట రామాంజనేయులు, గిద్దలూరు భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు అపిసెట్టి ఉదయ్ శంకర్,జిల్లా మైనార్టీ అధ్యక్షులు షేక్ ఖాదర్ వలీ షఫీ, బీజేపీ యువ నాయకులు కె కృష్ణ,రాచర్ల మండల బీజేపీ నాయకులు రామకోటయ్య పాల్గొన్నారు. కొద్ది సేపు అచ్చంపేట క్రికెట్ టీమ్ తరుపున గిద్దలూరు పట్టణ అధ్యక్షులు అపి సెట్టి ఉదయ్ శంకర్ క్రికెట్ మ్యాచ్ ఆడి యువతకు స్ఫూర్తి గా నిలవడం విశేషం. ఈ మ్యాచ్ ఉద్దేశించి జిల్లా ఉపాధ్యక్షులు భవ నాసి వెంకట రామాంజనేయులు మాట్లాడుతూ యువతను గ్రామీణ ప్రాంతాలలో ఆరోగ్య పరంగా ఉంచడానికి క్రీడలు ఎంతో ఉపయోగ కరంగా ఉంటాయని,అంతే కాకుండా ఇటువంటి క్రీడలు ప్రారంభించిన వారికి అభినందనలు తెలిపారు. ఇటువంటి క్రీడలు ప్రభుత్వం కూడా మండల,జిల్లా,రాష్ట్ర స్థాయిలలో నిర్వహించి ఉత్తమ మైన క్రిడ్డకారులను తయారు చేయడం చాలా అవసరం అని తెలిపారు. తద్వారా క్రీడాకారుల ద్వారా రాష్ట్రానికి,దేశానికి పేరుప్రఖ్యాతులు తీసుకు రావడానికి ఇటువంటి క్రీడలు దోహదం చేస్తాయని ప్రభుత్వం క్రీడలు నిర్వహించే వారికి ప్రోత్సహించాలని కోరారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

RK అగ్ని న్యూస్ The Power Of Truth



## పశు ఆరోగ్య శిబిరాలు సద్వినియోగం చేసుకోవాలి




అగ్ని న్యూస్,పెద్దారవీడు (జనవరి 25): మండలంలోని పెద్దారవీడు, మద్దలకట్ట గ్రామాలలో శనివారం పశు ఆరోగ్య శిబిరాల కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ¬ ఎద్దారవీడు లో పశువైద్యాధికారి బాలు నాయక్, మద్దలకట్టలో పశువైద్యాధికారి వీరనారాయణ ల అద్వర్యంలో నిర్వహించిన ఈ రెండు క్యాంపుల ద్వారా దాదాపు 70 రైతులు తమ పశువులకు చికిత్స చేయించుకోవడం జరిగినది. పశువులకు ఎటువంటి సమస్య వున్నా వీలైనంత త్వరగా మా దృష్టికి తీస్కుకువచ్చి పశుసంవర్ధక శాఖ సేవలు వినియోగించుకోవాలను (పశు వైద్యాధికారి డాక్టర్ బాలు నాయక్ ) తెలిపారు.పశువులకు ఇలా ఒక క్యాంపు పెట్టడం సంతోషంగా వుంది ఇలా చేసిన డిపార్ట్మెంట్ వారిని అభినందిస్తున్నట్లు సర్పంచ్ దుగ్గేం చెన్నమ్మ అన్నారు.పశువులకు ప్రభుత్వం పెట్టిన ఇలాంటి ఒక గొప్ప కార్యక్రమాన్ని రైతులు వినియోగించుకోవాలని మాజీ టీడీపీ మండల అధ్యక్షులు గొట్టం శ్రీనివాస్ రెడ్డి అన్నారు.ఈ కార్యక్రములో ఎంపీటీసీ వేణుగోపాల్ రెడ్డి, గొర్రెల సంఘం అధ్యక్షులు శివ యాదవ్,పశు వైద్య సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## శ్రీబాలత్రిపుర సుందరిదేవి అమ్మవారిని దర్శించుకున్న హైకోర్టు న్యాయమూర్తి



అగ్నిన్యూస్,త్రిపురాంతకం(జనవరి25): శ్రీబాలత్రిపుర సుందరిదేవి అమ్మవారిని శనివారం హైకోర్టు న్యాయమూర్తి అవధానం హరిహరనాథ శర్మ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ప్రసాద్ శర్మ, న్యాయమూర్తి ని సాధరంగ ఆహ్వానించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి తీర్ధప్రసాదాలు అందచేశారు. ఈఓ రజనీ, న్యాయమూర్తి కి స్వాగతం పలికారు.

## క్రీడలతో మానసిక ఒత్తిడి దూరం - న్యాయమూర్తి దేవేందర్ రెడ్డి



అగ్ని న్యూస్,మార్కాపురం (జనవరి 25): క్రీడలతో అనారోగ్య సమస్యలు దూరం అవుతాయని, మానసిక ఒత్తిడి దూరం అవుతుంది అని మార్కాపురం సీనియర్ సివిల్ జడ్జ్ దేవేందర్ రెడ్డి పేర్కొన్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా శనివారం స్థానిక ఎస్వికెపి కళాశాలలో న్యాయవాదులకు బార్ అసోసియేషన్ తరఫున నిర్వహించిన క్రికెట్ మ్యాచ్ ను ఆయన ప్రారంభించారు. నిత్యం సమస్యలతో సతమతమయ్యే వారికి క్రీడలు ఎంతో మానసిక ఉత్తేజాన్ని ఇస్తాయని ఈ సందర్భంగా న్యాయమూర్తులు అభిప్రాయపడ్డారు. అనంతరం టాస్ వేసి మ్యాచ్ ను ప్రారంభించారు. కాగా హోరా హోరిగా జరిగిన మ్యాచ్ లో న్యాయవాది అన్వర్ బేగ్ టీం బ్యాటింగ్, ఫీల్డింగ్ లో అద్భుతమైన ప్రతిభ కనబరిచి టోర్నమెంట్ విజేతగా నిలిచారు. కార్యక్రమంలో జూనియర్ సివిల్ న్యాయమూర్తి జె.కిషోర్ కుమార్, మెజిస్ట్రేట్ ఎం.బాలాజీ, బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు భూపని కాశయ్య, అనిల్, సీనియర్, జూనియర్ న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ర్యాలీ



అగ్ని న్యూస్,మార్కాపురం (జనవరి 25): జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా మండలం లోని నికరంపల్లి గ్రామ సచివాలయం పరిధిలో యంపియుపి పాఠశాల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించడం జరిగింది. పిల్లలకు ఓటు యొక్క ఉపయోగం, ఓటు బాధ్యత గురించి వివరించడం జరిగింది. తదనంతరం గ్రామ ప్రజలతో ప్రతిజ్ఞ చేయించి నికరంపల్లి గ్రామ మహిళలతో ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో బి ఎల్ వో లు హేమలత వీఆర్వో, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే వెంకటేశ్వర్ రెడ్డి, అడక రాజగోపాల్, లక్ష్మి, బి ఎల్ ఓసాయి హిమబిందు, మహిళా పోలీస్ సచివాలయం సిబ్బంది గ్రామ వ్యవసాయ సహాయకులు జక్కి గణేష్ సాగర్, ఇంజిరింగ్ అసిస్టెంట్ సరోజినీ, నికరంపల్లి ఏ హెచ్ ఏ రవీంద్ర రెడ్డి, ఏఎన్ఎం, ఏం ఎల్ హెచ్ పి నికరంపల్లి అంగనవాడి టీచర్లు, నికరంపల్లి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy




# ఏకేవికేలో ఘనంగా 28 వ వార్షికోత్సవ వేడుకలు

అగ్ని న్యూస్,ఒంగోలు (జనవరి 25): జీవితంలో అన్ని సౌఖ్యంగా, సౌకర్యంగా ఉండవని సాధిస్తూ ముందుకు వెళ్లాలని ఇందిరా ప్రియదర్శిని న్యాయ కళాశాల ప్రిన్సిపాల్ కే నటరాజ్ కుమార్ అభిప్రాయపడ్డారు. శనివారం స్థానిక అంజయ్య రోడ్డు లోని ఏకేవీకే డిగ్రీ,పీజీ కళాశాలలో 28 వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపల్ కోలగట్ల వెంకటేశ్వర రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇందిరా ప్రియదర్శిని న్యాయ కళాశాల ప్రిన్సిపాల్ కే నటరాజ్ కుమార్ హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు, గురువులను పూజించుట, దేశమును ప్రేమించడం, తల్లిదండ్రులను గౌరవించాలని అన్నారు.కళాశాల కరస్పాండెంట్ పల్లపు చెంచు రామయ్య మాట్లాడుతూ ఏకేవీకే, విద్యా భారతి అనుబంధ సంస్థ అని 100కు పైగా ఎం ఎన్ సి లతో ఒప్పందం వలన ప్రతి విద్యార్థికి ఉద్యోగ అవకాశం కల్పిస్తామన్నారు.ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు వెంకటేశ్వరరావు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ క్రమశిక్షణతో చదివితే మంచి స్థాయికి ఎదుగుతారని అన్నారు. డాక్టర్ కాలే మస్తాన్ రావు మాట్లాడుతూ విద్యార్థులకు ఉద్యోగ అవకాశముల కొరకు శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. ఎస్ ఏడుకొండలు మాట్లాడుతూ కళాశాల పూర్వ విద్యార్థులు రాష్ట్ర, దేశంలో అత్యున్నత స్థాయిలో స్థిరపడ్డారని గుర్తు చేస్తూ మీరు ఆ పరంపరను కొనసాగిస్తూ ముందుకెళ్లాలని తెలిపారు.జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కి వెంకటరెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ కళాశాల అభివృద్ధిలో భాగం కావాలని కోరారు.ప్రిన్సిపల్ కే వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు,వక్తలు చెప్పిన విషయాలను శ్రద్ధగా పాటిస్తూ మీరు అభివృద్ధి చెందుతూ కళాశాల అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలన్నారు. జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని ప్రతి విద్యార్థి ఓటు హక్కును వినియోగించుకోవాలని విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు.

# నేడు... రేపు శ్రీ గౌతమి విద్యాసంస్థల రజతోత్సవ వేడుకలు



- కళాశాల కరస్పాండెంట్ కనుమర్ల గుండా రెడ్డి

అగ్ని న్యూస్, దర్శి (జనవరి 25): పట్టణం లోని అద్దంకి రోడ్ లో ఉన్న శ్రీ గౌతమి ఉన్న త పాఠశాల యందు నేడు, రేపు శ్రీ గౌతమి విద్యాసంస్థల రజతోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నట్లు సంస్థల అధినేత కనుమర్ల గుండా రెడ్డి శనివారం తెలిపారు. శ్రీ గౌతమీ విద్యాసంస్థలు స్థాపించి, అందరి ఆదరాభిమానాలతో 25 వసంతాలు పూర్తి చేసుకున్న నేపథ్యంలో జనవరి 26 మరియు 27 తేదీలలో శ్రీ గౌతమి ఉన్నత పాఠశాల లో రజతోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నాము అని అన్నారు.ఈ సందర్భంగా అధ్యాపక, ఉపాధ్యాయ మిత్రులు, పూర్వ విద్యార్థులు, పూర్వ అధ్యాపక, ఉపాధ్యాయ మిత్రులను రజతోత్సవ వేడుకలకు సాదరంగా ఆహ్వానిస్తున్నామని తెలిపారు.అందరూ తమ కుటుంబ సభ్యులతో హాజరై వేడుకలను విజయవంతం చేయాలని సవినయంగా విజ్ఞప్తి చేశారు.



RK అగ్ని న్యూస్ The Power Of Truth
26 ఆదివారం, జనవరి 2025

## కొమరోలు లో నేడు మాంసం విక్రయాలు బంద్

అగ్ని న్యూస్, కొమరోలు (జనవరి 25) :

కొమరోలు మేజర్ పంచాయతీ పరిధిలో ఆదివారం గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు పట్టణంలో ఎటువంటి మాంసాహార విక్రయాలు జరుపకూడదని కొమరోలు మేజర్ పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ దేవరశెట్టి బ్రహ్మయ్య ఒక ప్రకటనలో తెలిపారు. జంతు వధశాలలు, చేపల మార్కెట్, చికెన్ షాపులు మరియు అన్ని రకముల మాంసం విక్రయాలను ఆదివారం మూసివేయాలని ఆదేశాలు జారి చేశారు.ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధముగా ప్రవర్తించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరికలు జారీ చేశారు.

## అరవింద స్కూల్ లో అట్టహాసంగా ముందస్తు గణతంత్ర వేడుకలు







అగ్ని న్యూస్,మార్కాపురం (జనవరి 25): భారతదేశ 76 వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక అరవింద పాఠశాలలో శనివారం కరస్పాండెంట్ వాణి రాధాకృష్ణ ఆధ్వర్యంలో 800 మంది విద్యార్థులు జాతీయ పతాక విన్యాసం అశోక చక్రం, జాతీయ పతాకం రంగులో పుష్ప విన్యాసం లాంటి వివిధ విన్యాసాలు చేశారు. విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# జాతీయ ఓటర్ల దినోత్సవ ప్రతిజ్ఞ



అగ్ని న్యూస్,గిద్దలూరు (జనవరి 25)

జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా గిద్దలూరు తహసీల్దార్ కార్యాలయం నుండి గాంధీ బొమ్మ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి మానవహారం ఏర్పడి ప్రతిజ్ఞ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, తహసీల్దార్, కమిషనర్, మండల విద్యాశాఖ అధికారి తదితరులు పాల్గొన్నారు.



## బీజేపీ జిల్లా అధ్యక్షునికి ఘన స్వాగతం పలికి న బీజేపీ శ్రేణులు



అగ్ని న్యూస్,గిద్దలూరు (జనవరి 25): గిద్దలూరు పర్యటనకు వచ్చిన భారతీయ జనతా పార్టీ నూతన జిల్లా అధ్యక్షులు సెగ్గం శ్రీనివాసులు కి గిద్దలూరు అసెంబ్లీ పరిది లో ఉన్న ఆరు మండలాల భారతీయ జనతా పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో నూతనం గా నియామకం అయిన గిద్దలూరు పట్టణ అధ్యక్షులు అపిసెట్టి ఉదయ్ శంకర్, కోమరోలు మండలానికి నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు వెంకట రామిరెడ్డి ల ను స్థానిక సాయి బాబా గుడి ఫంక్షన్ హాల్ లో జిల్లా అధ్యక్షులు సన్మానించడం జరిగింది. ఈ కార్య క్రమంలో అసెంబ్లీ లో ఉన్న నాయకుల ను పరిచయ కార్యక్రమం జరిగింది. ఈ కార్య క్రమంలో జిల్లా అధికార ప్రతినిధి డాక్టర్ జె వి నారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు భవనాసి వెంకట రామాంజనేయులు, జిల్లా జనరల్ సెక్రటరీ నరాల శ్రీనివాస రెడ్డి, ఎర్రగొండపాలెం ఇంఛార్జి ఎనుముల నాగేశ్వర రావు, జిల్లా మైనార్టీ అధ్యక్షులు షేక్ ఖాదర్ వలీ షఫీ, జిల్లా ఏస్ సి మోర్చ ప్రధాన కార్యదర్శి మట్టే మల్ల పుల్లయ్య, రాష్ట్ర కిసాన్ మోర్చ కార్య వర్గ సభ్యులు పిడతల రమేష్ రెడ్డి, జిల్లా ఒ బి సి మోర్చ ప్రధాన కార్యదర్శి బాదుల్ల,రాష్ట్ర బి సి సంఘాల కన్వీనర్ కెతి గుట్ల సుబ్బా రాయుడు,పట్టణ ఉపాధ్యక్షులు కొప్పరపు నాగేశ్వర రావు,యువ నాయకులు కె కృష్ణ,పట్టణ బో జే వి వై యం అధ్యక్షులు ఆల పాటి సాయి చరణ్,జే వి వై యం ఉపాధ్యక్షులు సాయి సంతోష్,సీనియర్ నాయకులు చంద్ర మోహన్,సెనియర్ నాయకులు కె కాసులు,జిల్లా కార్య వర్గ సభ్యులు ము ప్పూరి శ్రీనివాసులు,పట్టణ ట్రెజరర్ నూకల శ్రీనివాసులు, గర్రె శ్రీధర్, కొప్పుల నరసింహులు,మహేష్, దప్పిలి వినోద్, నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది. ఈ సమావేశం లో జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ రాబోయే రోజుల లో అసెంబ్లీ పరిది లో ఉన్న నాయకులు పార్టీ మెంబర్షిప్ పెంపునకు,పార్టీ అభివృద్ధికి కృషిచేయాలని కోరారు

## ఓటర్ల దినోత్సవ సందర్భంగా విద్యార్థులకు పోటీలు




అగ్ని న్యూస్, పొదిలి (జనవరి 25) :

జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా నియోజకవర్గ స్థాయిలో నిర్వహించిన విద్యార్థులకు నిర్వహించిన పలు పోటీల్లో స్థానిక మహర్షి పాఠశాల విద్యార్థులు విజేతలుగా నిలిచారు. శనివారం విజేతలకు బహుమతులను అందజేశారు. ప్రథమ (క్విజ్) ,ద్వితీయ (వ్యాసరచన), ద్వితీయ, తృతీయ (వక్తృత్వం) బహుమతులు సాధించిన శ్రీ మహర్షి పాఠశాల బాలబాలికలను పాఠశాల డైరెక్టర్ లు, ఉపాధ్యాయులు అభినందించారు.

పంతులు
మెన్స్
ఆర్టిసి బస్టాండ్ దగ్గర, మార్కాపురం



# ఓటుహక్కు వజ్రాయుధం లాంటిది - తహసిల్దార్ బాలకిషోర్



అగ్ని న్యూస్,యర్రగొండపాలెం (జనవరి 25):

ఓటు హక్కు అనేది ప్రజలకు వజ్రాయుధం వంటిదని యర్రగొండపాలెం మండల తహసిల్దార్ పి బాలకిషోర్ అన్నారు.జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఆయన ఓటు హక్కు దినోత్సవ కార్యక్రమాన్ని చేపట్టారు.ముందుగా పట్టణంలో విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహసిల్దార్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఓటు హక్కు అనేది ఓటర్లకు వజ్రాయుధం వంటిదని అన్నారు. భవిష్యత్తు తరాలకు గ్రామ మండల రాష్ట్ర అభివృద్ధికి ప్రజాస్వామ్య పద్ధతిలో తమ ఓటు హక్కు ద్వారా ప్రజలు సక్రమమైన నాయకుడిని ఎన్నుకొనే అవకాశం ఓటు ద్వారానే ఉందన్నారు.18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరు ఓటుకి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఓటర్ల దినోత్సవం కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన పోటీలలో పాల్గొన్న చిన్నారులకు బహుమతి ప్రధానం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల అధికారి కె వి సత్యనారాయణ, నలగాటి మల్లికార్జున నాయుడు, విద్యాశాఖ అధికారి పి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# అవార్డు అందుకోనున్న అధికారులు

అగ్ని న్యూస్, మార్కాపురం (జనవరి 25):

గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారం ఒంగోలులో కలెక్టర్ తమీమ్ అన్సారియా చేతులమీదుగా మార్కాపురం రెవెన్యూ కార్యాలయ అధికారులు అవార్డులు అందుకోనున్నారు. వారిలో మార్కాపురం తహశీల్దారు చిరంజీవి, మార్కాపురం ఉప తహశీల్దారు బి.శ్రీనివాసులు,ఎన్నికల కంప్యూటర్ ఆపరేటర్ ఎస్. శ్రీనివాసులు గజ్జలకొండ వి ఆర్ ఎ యస్. లక్ష్మయ్య లు ఉన్నారు.







Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)